


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**శుక్రవారం ఫిబ్రవరి 23 ,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుమాఘ మాసం - శుక్ల పక్షంతిథి:చతుర్దశి మ3.18 వరకువారం:శుక్రవారం (భృగువాసరే)
నక్షత్రం:ఆశ్రేష రా7.21 వరకు యోగం:శోభన మ1.04 వరకుకరణం:వణిజ మ3.18 వరకు తదుపరి విష్టి తె5.18 వరకువర్జ్యం:ఉ7.10 - 8.55
దుర్ముహూర్తము:ఉ8.45 - 9.31 మరల మ12.36 - 1.22అమృతకాలం:సా5.36 - 7.21రాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 149 వైఎస్ఆర్/కడప శుక్రవారం 23 ఫిబ్రవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 149 YSR/KADAPA Friday 23 February 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# సార్వత్రిక ఎన్నికల వేళ.. మార్చి3న కేంద్ర కేబినెట్ భేటీ

ఢిల్లీ: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో మార్చి 3న కేంద్ర మంత్రిమండలి సమావేశం కానుంది. ఢిల్లీ చాణక్యపురిలోని సుష్మాస్వరాజ్ భవన్‌లో కేబినెట్ భేటీ ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి.దేశ వ్యాప్తంగా జరిగే లోక్‌సభ ఎన్నికల ప్రకటనకు కొన్ని రోజుల ముందే.. కేబినెట్ భేటీ కానుండటంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు.. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లో పర్యటించి.. ఎన్నికల సంసిద్ధతను పర్యవేక్షిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ మార్చి 9 తర్వాత ప్రకటించే అవకాశం

ఉన్నట్లు సమాచారం. లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం శాసనసభలకు 2024 మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక.. వీటితోపాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.గతంలో 2014 లోక్‌సభ ఎన్నికలను తొమ్మిది విడతల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించింది. మార్చి 5న ఎన్నికల ప్రక్రియ మొదలై మే 16న ఫలితాలు వెలువడ్డ



విషయం తెలిసిందే. 2019లో మాత్రం లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను ఏడు దఫాల్లో నిర్వహించింది. మార్చి 10న ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాగా మే 23న ఫలితాలను ఈసీ విడుదల చేసింది.

# సీఎం జగన్ ఒంగోలు పర్యటన



అమరావతి ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో) సిఎం వైఎస్ జగన్ 23వ తేదీన ఒంగోలు పర్యటనకు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ ఒంగోలు నగర పరిధిలోని నిరుపేదలకు ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ మేరకు సీఎంవో అధికారులు పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి ఒంగోలు మండలం ఎన్.అగ్రహారం చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం తాడేపల్లి చేరుకుంటారు.

# వారు మన అన్నదాతలు.. చర్చలకు ఎప్పుడూ సిద్ధమే:

## అనురాగ్ ఠాకుర్



దిల్లీ: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని.. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు.యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో దిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం.ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు.రైతుల నిరసనల్లో హింసపంటలకు కనీస మద్దతు ధర (%మీరా%) సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు. పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల డిమాండ్లపై విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# నాకు ఈ పరిస్థితి రావడం మీకు అవమానం కాదా:

## షర్మిల



విజయవాడ: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)నిరుద్యోగుల పక్షాన పోరాటానికి పిలుపునిస్తే నిర్బంధిస్తారా? అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా?అని నిలదీశారు.గురువారం 'చలో సెక్రటేరియట్'కు రాష్ట్ర కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లోనే షర్మిల నిద్రించారు. గురువారం ఉదయం అక్కడికి పెద్ద ఎత్తున పోలీసులు చేరుకుని బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలుచోట్ల కాంగ్రెస్ నేతలను గృహ నిర్బంధం, ముందస్తు అరెస్టులు చేశారు. దీనిపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.''వేలాదిగా వస్తున్న పార్టీ శ్రేణులను ఎందుకు ఆపుతున్నారు? పోలీసుల నుంచి తప్పించుకోవడానికి పార్టీ కార్యాలయంలో గడపాలా?నాకు ఈ పరిస్థితి రావడం మీకు అవమానం కాదా?మేం తీవ్రవాదులమా? సంఘ విద్రోహ శక్తులమా?మమ్మల్ని ఆపాలని చూస్తున్నారంటే మీరు భయపడుతున్నట్లే. మీ అసమర్థతను కప్పిపుచ్చాలని చూస్తున్నారు. ఎన్ని ఆటంకాలు కలిగించినా నిరుద్యోగుల పక్షాన పోరాటం ఆగదు” అని పేర్కొన్నారు.

# అమెరికా ఉపాధ్యక్ష పదవికి వివేక్ రామస్వామి

వాషింగ్టన్: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న డోనాల్డ్ ట్రంప్ తన ఉపాధ్యక్షుడిగా ఎంపిక కాగల అభ్యర్థుల జాబితాను తయారుచేస్తున్నారు. వారిలో భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి కూడా ఉండటం విశేషం.అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ నామినేషన్ కోసం తనతో పోటీపడుతున్న మరో భారతీయ అమెరికన్ నిక్కీ హేలీ పేరును ట్రంప్ ప్రస్తావించలేదు. మంగళవారం ఫాక్స్ న్యూస్ టీవీ కార్యక్రమంలో ఆయన ఆరుగురి పేర్లను ప్రస్తావించారు. వారిలో...రామస్వామితో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్, సౌత్ కరోలినా సెనెటర్ టిమ్ స్కాట్, హవాయికి చెందిన మాజీ పార్లమెంటు సభ్యురాలు తులసీ గబ్బర్డ్, ఫ్లోరిడా ఎం.పి బైరన్ డోనాల్డ్స్, దక్షిణ డకోటా రాష్ట్ర గవర్నర్ క్రిస్టీ నోయెమ్ ఉన్నారు.పార్లమెంటుకు భారతీయుని పోటీవర్జీనియా రాష్ట్ర ఎగువ సభ సెనెట్ సభ్యుడైన భారత సంతతి అమెరికన్ సుహాస్ సుబ్రహ్మణ్యం (37) ఈసారి ప్రజా ప్రతినిధుల సభకు పోటీచేయనున్నారు. పార్లమెంటు దిగువ సభ అయిన ప్రజా ప్రతినిధుల సభలో ప్రభుత్వ కార్యకలాపాలు, ముఖ్యమైన బిల్లులు స్తంభించిపోతున్నాయనీ, ఈ పరిస్థితిని మార్చడానికి కృషి చేస్తానని ఆయన ప్రకటించారు. వర్జీనియా నుంచి ప్రజాప్రతినిధుల సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న డెమొక్రటిక్ పార్టీ సభ్యురాలు జెనిఫర్ వెక్స్ టన్ ఈసారి తాను పోటీచేయడం లేదని ప్రకటించడంతో ఆమె శిష్యుడైన సుబ్రహ్మణ్యం బరిలో దిగారు. బెంగళూరు, చెన్నైలకు



చెందిన ఆయన తల్లిదండ్రులు హ్యూస్టన్‌లో వైద్యులుగా స్థిరపడ్డారు. సుబ్రహ్మణ్యం 2019లో వర్జీనియా అసెంబ్లీకి, 2023లో వర్జీనియా సెనెట్‌కు ఎన్నికైన మొట్టమొదటి భారతీయ అమెరికన్, హిందువుగా రికార్డుకెక్కారు. అంతకుముందు బరాక్ ఒబామా ప్రభుత్వంలో సాంకేతిక విధాన సలహాదారుగా పనిచేశారు.

# కాంగ్రెస్ 'చలో సెక్రటేరియట్'లో ఉద్రిక్తత..

## వైఎస్ షర్మిల అరెస్టు



అమరావతి: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో ఏపీ కాంగ్రెస్ పిలుపునిచ్చిన 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ర్యాలీగా సచివాలయానికి బయలుదేరారు.పలుచోట్ల పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించారు. ఉండవల్లిలోని కరకట్ట సమీపంలో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొండవీటి ఎత్తిపోతల వద్ద షర్మిలను పోలీసులు అరెస్టు చేసి వాహనంలో ఎక్కించి తీసుకెళ్లారు. అయితే ఆమెను ఏ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారనేదానిపై స్పష్టత లేదు.

# జాతీయ భద్రతకు ప్రాధాన్యం

## రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ప్రారంభమైన మిలాన్-2024

విశాఖపట్నం: ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)మిత్రదేశాలతో స్నేహ సంబంధాలు కొనసాగించడం, జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం భారతదేశ విధానంలో ప్రధానమైనవి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారువిశాఖపట్నంలో 'మిలాన్-2024' కార్యక్రమాలను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వివిధ దేశాల నౌకాదళ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ''యుద్ధాలు, వివాదాలు లేకపోవడమే నిజమైన శాంతి. మిత్ర దేశాలకు సహకారం అందించడంలో భారత్ అన్ని రకాలుగా ముందుంటుంది.దేశ రక్షణలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు. యుద్ధం, శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ దళాల పాత్ర కీలకం. స్నేహపూర్వక దేశాల మధ్య అవగాహన, సైనిక సహకారం పెంపొందించడానికి మిలాన్ విన్యాసాలు ఎంతగానో ఉపయోగపడతాయి. హిందూ మహాసముద్రంలో శాంతి పరిరక్షణకు మిత్రదేశాలతో కలిసి పని చేస్తాం” అని



రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. అనంతరం మిలాన్ సావనీర్‌ను ఆవిష్కరించారు. నెట్‌వర్క్ ఫర్ ఇన్ఫో షేరింగ్ (నిషార్) కమ్యూనికేషన్ టెర్మినల్, మార్టిటైం సాంకేతిక ప్రదర్శనను ప్రారంభించారు. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళం అధిపతి అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

23.02_Thur-Tharanam 1-8.qxd 2/22/2024 7:13 PM Page 2



## కొండాపురం ఎస్సై ఖాజావలి పై ఏసిబి దాడులు



నెల్లూరు ఫిబ్రవరి 22(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లా కొండాపురం పోలీస్ స్టేషన్ పై ఏసిబి అధికారులు బుధవారం దాడులు చేశారు. ఎస్ ఐ ఖాజావలి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్ వచ్చిన పొక్స్ కేసులు లో కుక్కపల్లి హాజరాత్ అనే వ్యక్తి నుండి లంచం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. అనుకున్న ప్రకారం హాజరాత్ నుండి వ్యక్తి నుండి ఖాజావలి 30,000రూపాయలు నగదు తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్ ఐ పై కేసులు నమోదు చేసి అధికారులు విచారణ చేపట్టారు..

# ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయం..

### రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్ కుమార్

నెల్లూరు ఫిబ్రవరి 22(తరణం బ్యూరో )వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయం, ప్రజలందరూ సంక్షేమ పథకాలు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సంకల్ప యాత్రలో భాగంగా బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా యువ మోర్చా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని సంక్షేమ పథకాలు

ఉపయోగించుకొని కుటుంబాభివృద్ధికి దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు, ప్రపంచంలో ఎవరూ ఇవ్వని సంక్షేమ పథకాలు ప్రధాన నరేంద్ర మోడీ మనదేశంలో ప్రవేశపెట్టాలని మహిళలకు యువతకు వృద్ధులకు మధ్యతరగతి వారికి బడుగు



బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు

ఉపయోగించుకోవాలని వారికి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు చెంచు రెడ్డి , శ్రీనివాసులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో కాంగ్రెస్ నేతల అక్రమఅరెస్ట్



కడప, చిన్న చౌకు, ఫిబ్రవరి-22-( తరణం విలేఖరి)-దగాడియస్సీ వద్దు మెగాడీఎస్సీ కావాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యాలయం దగ్గరకువచ్చిన కార్మికవిభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్యను పోలీసులు అక్రమంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ నేతలు ఈ అక్రమ అరెస్టును ఖండించారు.అరెస్టయినవారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్, జోసెఫ్,స్టేట్ జనరల్ సెక్రెటరీలు ఎం శ్రీనివాసరెడ్డి, షేక్ చాన్ భాషా, జిల్లా అధ్యక్షుడు అరుణ్ కుమార్, హ్యూమన్ రైట్స్ జిల్లాఅధ్యక్షుడు పాలగిరి శివ మొదలగువారు ఉన్నారు.

## "కురుపాం" మార్కెట్ ను సమన్వయంతో అభివృద్ధి చేయండి

### ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో
### ఎమ్మెల్యే వాసుపల్లి
### చైర్మన్ గా తిత్తి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక

(విశాఖపట్నం.ఫిబ్రవరి22, తరణం ప్రతినిధి)విశాఖ దక్షిణ నియోజకవర్గం పాత నగరంలో అతి పురాతనమైన బ్రిటిష్ వారితో నిర్మించబడిన కింగ్ ఎడ్వర్డ్ కార్నేషన్ మెమోరియల్ కురుపాం మార్కెట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు 39,వ వార్డు వైసిపి ఇన్చార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తిత్తి కృష్ణ సమక్షంలో సభ్యులంతా కలిసి ఆయనకు ఘన స్వాగతం పలికారు.ముందుగా మాలవేసి సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యనిర్వాహణాధికారి శేఖర్ బాబు సమక్షంలో చైర్మన్ కృష్ణ, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ కృష్ణ, సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కల్పించిన ఈ అవకాశం, బాధ్యతను సమన్వయంతో పనిచేసి వైసీపీకి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జగనన్న ఆశయాలు అనుగుణంతో "కురుపాం" మార్కెట్ మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ వైసిపి జెండా మోసి నిస్వార్థంగా పార్టీకి సేవలందించిన వారందరికీ గుర్తింపు ఇచ్చామని తెలిపారు. ఆశయం కోసం సహనంతో పని చేయండి..జగన్ హయాంలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు.మళ్లీ 30 ఏళ్లు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు.దైవత్వం



కలిగిన మంచి నాయకులను గుర్తించి పురాతనమైన "కురుపాం" ప్రసిద్ధిని పెంచేందుకు సభ్యులందరి ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా చైర్మన్ గా తిత్తి కృష్ణను ఎన్నుకున్నారని తెలిపారు. సభ్యులుగా మైలపల్లి ఆదినారాయణ,ముత్తి శ్రీను, నాగల రాజేశ్వరి, పోలవరపు లక్ష్మి, కండిపల్లి ఆదిలక్ష్మి, స్వర్ణ పూడి గాయత్రీ దేవి,కస్పా కుమారి,గారా చిన తాతబ్బాయి నియమితులయ్యారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడూరు అప్పలరత్నం, స్టేట్ డైరెక్టర్ సబిరా బేగం, నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ,లండా రమణ, కదిరి అప్పారావు, రమణమ్మ,మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని గృహప్రవేశ వేడుకల్లో. కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ .

### మొయిళ్లచెరువు గ్రామంలో
### టీడీపీ రాష్ట్రమాజీకార్యదర్శి డా.కాశీబట్ల
### సత్య సాయినాథ్ శర్మకు ,అభిమానుల
### ,అనుచరుల ఆత్మీయ స్వాగతం.



కమలాపురం, ఫిబ్రవరి 22(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గం, వీరపునాయునిపల్లి మండలం, మొయిళ్లచెరువు గ్రామంలోని కంభం వెంకటరెడ్డి ఆహ్వానం మేరకు గృహప్రవేశ వేడుకకు హాజరైన లిడా.కాశీబట్ల సత్యసాయినాథ్ శర్మ ,వెంకటరెడ్డి గృహప్రవేశం సందర్భంగా వారి కుటుంబం సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో,సంతోషంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు సాయినాథ్ శర్మతో పాటు కమలాపురం నియోజకవర్గం నాయకులు, వీరపునాయునిపల్లె మండల నాయకులు,అభిమానులు,అనుచరులు పాల్గొన్నారు..

## యన్.యస్.యస్.అధికారి డాక్టర్ పోలా కి అభినందనలు







(విశాఖపట్నం.ఫిబ్రవరి22, తరణం ప్రతినిధి)జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం అధికారులకు నిర్వహించిన మానసిక ఆరోగ్యం అనే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అ) జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పోల ఉమామహేశ్వరరావును ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.ఎస్.హరినాథ్ అభినందించారు.వీరికి మానసిక ఆరోగ్యంపై సదస్సులు నిర్వహించడానికి కావలసిన సమాచారంతో కూడిన కిట్ను ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు బహుకరించారు.ఈ చైతన్య కార్యక్రమాన్ని త్వరలో కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమలు చేయనున్నట్లు డాక్టర్ పి.ఉమామహేశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వరరావు ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు తదితరులు అభినందించారు.

## శరవేగంగా బొజ్జన్న కొండ అభివృద్ధి పనులు

### .. ఎంపీ డా.భీశెట్టి వెంకట సత్యవతి వెల్లడి



(అనకాపల్లి.ఫిబ్రవరి22, తరణం ప్రతినిధి)అనకాపల్లి జిల్లాకే తలమానికంగా ఉన్న బొజ్జన్న కొండ త్వరలో నిర్మాణం పూర్తయ్యి ఈ ప్రాంతం పర్యాటకంగా ఉంటుందని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు,ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో తన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేసారు,బ్రెజిల్ దేశానికీ చెందిన సంస్థ ఆధ్వర్యంలో బొజ్జన్న కొండకు సౌండ్ అండ్ లైట్ షో ట్రయల్ రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# కార్యదక్షుడు మలసాల భరత్ కుమార్

### టిడిపి అనుచిత వ్యాఖ్యలు అర్ధరాహిత్యం
### ..వైఎస్ఆర్సిపి పార్టీ వైద్య విభాగ
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ లక్ష్మీనరసింహారావు

(అనకాపల్లి.ఫిబ్రవరి22, తరణం ప్రతినిధి)రాష్ట్ర వైఎస్ఆర్సిపి వైద్య విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ లక్ష్మీనరసింహారావు,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కే యం నాయుడు,శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ సకలా గోవింద రావు పత్రిక సమావేశం లో అనకాపల్లి టీడీపీ నాయకులు వారి కార్యకర్తలు కలిపి మీడియా సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రం గా ఖండించారు,నియోజకవర్గపు ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరో కూడా నిర్ణయం చేసుకో లేని స్థితిలో ఈరోజు టిడిపి జనసేన కూటమి ఉన్నదని,వాళ్ళ మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయని, వైయస్ఆర్సీపీ పార్టీ శ్రేణులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కప్పిపుచ్చుకోవడానికి మీడియా సమావేశ మీటింగులు పెట్టి విలేకరుల విలువైన సమయాన్ని వృధా చేయకూడదని హితవు పలికారు.మలసాల భరత్ కుమార్ ని రాజకీయ టూరిస్ట్ అనే ముందు,గత 2009 ప్రభుత్వంలో అనకాపల్లి నుంచి శాసనసభ్యులైన గంటా శ్రీనివాసరావుది,2014లో శాసనసభ్యులుగా ఎంపికైన పీలా గోవింద సత్యనారాయణది,2019లో పోటీ చేసిన పరుచూరి భాస్కరరావుది ఏ ఊరు అని, వారికి అనకాపల్లి పై ఎంత అవగాహన ఉందని, ప్రజలకు సంబరాలు కాకుండా,ఏం చేశారని,రోడ్ల పై ఎవరికి జెండా మోస్తున్నామో కూడా తెలియని సంక్షోభంలో జనసేన పార్టీ,పొత్తు లేకపోతేనే గాని గెలవలేమని అవిశ్వాసంలో టిడిపి పార్టీ ఉన్నాయని,వాళ్ళ పార్టీ అసలు రేపు పొద్దున్న ప్రజలకు ఏం చెయ్యబోతున్నదో,ఎలా చెయ్యబోతున్నదో అనే ప్రణాళిక పై ఎంత అవగాహన ఉందని,డాక్టర్ లక్ష్మీనరసింహారావు ప్రశ్నించారు.మాటలు మాట్లాడే ముందు మలసాల భరత్ చరిత్ర తెలుసుకొని మాట్లాడితే ,గౌరవం దక్కుతుందని తెలియజేశారు. భరత్ తల్లి మలసాల ధనమ్మ వాళ్ల పార్టీ నుంచే వచ్చారని, టీడీపీ ప్రభుత్వంలోనే ఎంపీటీసీగా,మలసాల రమణారావు ఎంపీటీసీగా వాళ్ళ మామగారైన గంగుపాము నాగేశ్వరరావు డీసీఎంఎస్ చైర్మన్గా ,అత్త




గంగుపాము జలజ జడ్పిటిసి గా గతం లో చేసి ఉన్నారని, ఇంతటి రాజకీయ నేపథ్యం కలిగిన మలసాల భరత్ కుమార్ కశింకోట లో పుట్టి,పై చదువులు అభ్యసించి, అంచలంచలుగా ఎదిగి, అమెరికా దాకా వెళ్లి,అక్కడ వ్యాపార అభివృద్ధి చేసి,ఆ అనుభవాన్ని ఈరోజు తన సొంత నియోజకవర్గమైన అనకాపల్లి లో కూడా ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయాలని అడుగులు ముందుకేస్తుంటే, వీళ్ళు మాట్లాడే మాటలు,ఏ రకంగా ఉన్నాయని,ఈ టీడీపీ పార్టీ లో ఉన్న ప్రతి ఒక్కరిదీ విషం చిమ్మే గుణమేన, బురద జల్లుకొనే పనులేన,ప్రజలకు మేలు జరిగే వాటి పై వీళ్లకు అవగాహన ఉందదా?వీళ్ళ ప్రజలు మరొకసారి బుద్ధి చెప్పాలని కోరారు.అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేసిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై ఉన్న ప్రగాఢ విశ్వాసంతో ఎవరు ఎంతమంది వచ్చినా, తాను సింగిల్గానే వస్తాను,175 స్థానాల్లో సిద్ధం అని పిలుపు నిస్తుంటే,ప్రజలు తనని నమ్మి ఓటు వేస్తారనే ప్రగాఢ విశ్వాసంతో ఈ రోజు లక్షలలో ప్రజలు సిద్ధం కార్యక్రమాలు వచ్చి,"మీ వెంట సైన్యమై, మేము ఉన్నాము జగనన్న!" అని విజయ దంఖారావాలు మోగిస్తుంటే,ఆ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఈరోజు శంఖారావం అనే పదాన్ని కూడా సరిగ్గా పలకలేక జనం మీటింగ్లకు రాక,వీళ్లకు వీళ్లే దప్పు కొట్టుకునే నలుగురిని పోగేసుకుని మీటింగులు పెట్టుకొని ప్రభుత్వం పైన బురద చల్లడం ఎలాగనే ఒక కార్యక్రమాన్ని పెట్టుకొని ఈరోజు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే ప్రజలు రేపు వచ్చే ఏప్రిల్ 2024లో ప్రజలు ఓటుతో బుద్ధి చెబుతారని తెలియజేశారు.

23.02_Thur-Tharanam 1-8.qxd 2/22/2024 7:13 PM Page 3



# మహిళలల్లో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యం.

## రాయల్ యూత్ సొసైటీ,వర్ష ఇండస్ట్రీస్ నిర్వాహకులు.

మదనపల్లె ఫిబ్రవరి 22, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణంలో వర్ష ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీ సౌజన్యంతో మహిళలకు ప్రోత్సహకంగా స్కిల్ డెవలప్మెంట్ స్కిల్స్ సెంటరును ప్రారంభించారు. గురువారం స్థానిక తారకరామ థియేటర్ పక్కన ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్,మగ్గం,జూట్ బా,మ్యాట్స్,పేపర్ ప్లేట్ మేకింగ్,కంప్యూటర్ స్కిల్స్ పై శిక్షణ ఇవ్వడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాయల్ యూత్ సొసైటీ మరియు రాయల్ యూత్ మహిళా వెల్ఫేర్ సొసైటీల ద్వారా మహిళల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించి వారిని స్వయం ఉపాధి రంగాలలో ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటరులో శిక్షణ ఇవ్వడం జరుగు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో




వర్షా కంపెనీ పరీదా,సంతోష్ రెడ్డి,డాక్టర్ నస్రీన్,శ్రీనాథ్ రెడ్డి, రామాంజనేయులు,రేగడి ప్రసాద్ కుమార్,సుంకర రామచంద్ర,సౌజన్య,గల్నాజ్,రేగడి యశ్వంత్ కుమార్, స్వరూపా,శ్యామల,శ్రీధర్,వేమనారాయణ,ఓబులేసు,మల్లికార్జున,చందు,బాబు,శ్రీదేవి,సుశీల, లీల,పద్మ,నిర్మల,పార్వతి,ఎం.విపుల,శ్రీభాగ్య,ఈశ్వరమ్మ,సాంబ,సభా,సుల్తానా,చంద్రక ళలు పాల్గొన్నారు.

# మదనపల్లె నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్‌రెడ్డి.




మదనపల్లె ఫిబ్రవరి 22, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నూతన డీఎస్పీగా ప్రసాద్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డీఎస్పీ కేశప్ప అడిషనల్ ఎస్పీగా పదోన్నతిపై హెడ్‌క్వార్టర్‌లో రిపోర్ట్ చేశారు. రానున్న ఎన్నికలలో సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఉండాలని కోరారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీకి సీఐలు, ఎస్ఐల పుష్పగుచ్ఛలతో స్వాగతం పలికారు. అనంతరం సబ్ డివజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో సమావేశ మైయ్యారు. కాగా నూతన డీఎస్పీ ని మదనపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అలాగే పుష్ప గుచ్ఛ అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జడ్పిటిసి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎంపీ సహకారంతో పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం.

## నియోజకవర్గం వైకాపా ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్. ఘనస్వాగతం పలికిన 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం.

మదనపల్లె ఫిబ్రవరి 22, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో 22వ వార్డులో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు. గురువారం 22వ వార్డు కౌన్సిలర్ ముబీనా సలీమ్ ఆధ్వర్యంలో 6.8 లక్షల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం, మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, జడ్పిటిసి ఉదయ్ కుమార్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు మరియు కౌన్సిలర్లు, వైకాపా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షమిమ్ అస్లాం మాట్లాడుతూ అత్యధికంగా ముస్లిం మైనార్టీలు ఉన్న 22 వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్స్ తో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ నిధుల కొరతతో వార్డులో ఆగిపోయిన అభివృద్ధి పనులను ఎట్టకేలకు పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో రంజాన్ నెల ప్రారంభ మవుతున్న దృష్ట్యా వార్డు ప్రజలకు అసౌకర్యం కలవకుండా పనులు పూర్తి చేస్తామన్నారు. వార్డులో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో ఈ పనులు పూర్తిచేసే పూర్తి చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.మనుజా రెడ్డి మాట్లాడుతూ వార్డులో నెలకొన్న పరిస్థితులు దృష్ట్యా పార్టీ ఇంచార్జ్ మరియు ఏపీఎండిసి చైర్ పర్సన్ల సహకారంతో సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా మున్సిపల్ సాధారణ నిధులతో ఈ పనులు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.జడ్పిటిసి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో రోజులుగా రోడ్డు నిర్మాణం కోసం చేస్తున్న ప్రయత్నం ఎట్టకేలకు



ఫలించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎంపీ మరియు పార్టీ ఇన్చార్జిల సహకారంతో మున్సిపల్ చైర్ పర్సన్ చొరవతో పనులు పూర్తి చేయడాన్ని వార్డు ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు.అంతకుముందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిస్సార్ అహమ్మద్ మరియు పిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాంలకు వార్డు కౌన్సిలర్ ముబీనా సలీం ఘనంగా స్వాగతం పలికారు. అలాగే సంప్రదాయబద్ధంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ, కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, సాయి శేఖర్ రెడ్డి,నర్రి బాబాయ్, ఎస్.వి.రమణ, వెంకట శివారెడ్డి,కొండుపల్లి ప్రసాద్ బాబు, శ్రీనివాసులు, ఇర్ఫాన్ ఖాన్,రేణుక,సర్పంచ్ సుబ్రహ్మణ్యం,జేసిఎస్ ఇంచార్జ్ బావాజాన్,యువ నాయకులు హర్షటైలర్ రఫీ పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విజయరామరాజుపేట మరిడిమాంబను దర్శించుకున్న బుద్ధ నాగ జగదీష్



(అనకాపల్లి.ఫిబ్రవరి22, తరణం ప్రతినిధి)స్థానిక విజయరామరాజుపేట లో కొలువైఉన్న శ్రీశ్రీశ్రీ మరడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని అమ్మవారిని దర్శించుకునితీర్థ ప్రసాదాల స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు నాగ జగదీష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ కాండ్రేగుల సత్యనారాయణ ఆళ్ల రామచంద్రరావు కొయిలాడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ మిగులు భూమి కోల్పోతామని కామ్రేడ్ పంతగిరి రాఘయ్య ను అర్ధరాత్రి హత్య చేయించిన మైనింగ్ మాఫియా నిందితులను కటినంగా శిక్షించాలి...

## అఖిల భారత రైతు కూలీ సంఘం నెల్లూరు జిల్లా కన్వీనర్ డి పి పోలయ్య ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి కె నాంచార్లు

నెల్లూరు ఫిబ్రవరి 22(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లా సైదాపురం ప్రాంతం లోనివందల ఎకరాల ప్రభుత్వ భూముల్ని వెంకట కనక దుర్గా మైనింగ్ మైనింగ్ ఆక్రమణ లోని ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలనే పోరాటాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం మండలం అధ్యక్షులు పంతగిరి రాఘయ్య నాయకత్వం లో ఉదృతంగా సాగడాన్ని సహించలేని ఆ మైనింగ్ యజమాని భాస్కర్ రెడ్డి,శేఖర్ రెడ్డి మాజీ వి అర్ ఓ వేలూరు వెంకటయ్య నాయుడులు కలిసి హత్య చేయించి ప్రమాదం గా చిత్రీకరణ చేసే కుట్ర తో రైతు కూలీ సంఘం పక్షాన హై కోర్టు లో కేసు వేయగా వేయించి 10 ఏళ్ళు గా కేసు నడుస్తోందనిఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి కె నాంచార్లుఅన్నారు ఫిబ్రవరి 22 వ తేదీకి పంతగిరి రాఘయ్య మైనింగ్ మాఫియా చేతుల్లో అసువులు బాసి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చావ తిప్ప కాలనీ లో కామ్రేడ్ రాఘయ్య స్థూపానికి అమరహే రాఘన్న అంటూ ఏ ఐ కె ఎం ఎస్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంస్మరణ సభ లో కె నాంచా ర్లు పాడిన పాటలు పలువురిని ఎంత గానో ఆకట్టు కున్నాయి.అనంతరం సం స్మరణ సభ లో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు డి పి పోలయ్య మాట్లాడుతూ.. పంతగిరి రాఘయ్య ను హత్య జరిగి 10 సంవత్సరాలు గడిచినా హంత కులను అధికారం లో వున్న ప్రభుత్వాలు కాపాడు తున్నాయన్నారు.మైనింగ్ భూ స్వాముల ఆక్రమణ లోని భూములను స్వాధీనం చేసుకుని పేదలకు భూములను పంచుకుంటే రైతు కూలీ సంఘం అధ్వర్యంలో ఎర్ర జెండాలు నాటి భూములను పంపిణీ చేస్తామని ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు.సి పి ఐ ఎం న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి సి ఎస్ సాగర్ మాట్లాడుతూ..యి ప్పటికైనా రాఘయ్య హంతకుల ను శిక్షించాలని లేదంటే ప్రజా ఉద్యమం తో నే హంతకులకు బుద్ది చెబుతామని అన్నారు. లీజులు లేని మైనింగ్ లను




అధికారం లోని వైకాపా నాయకులు ఆక్రమించుకుని రౌడీ షీటర్ లను పెట్టుకుని కోట్లాది రూపాయలు అక్రమ మార్గాన ఖనిజం తీసి రవాణా చేసి కోట్లాది రూపాయలు దోపిడీ చేస్తూ పదకాలు స్తున్నామని గొప్పలు చెబుతూ ఓటుకు నోటు యిచ్చి మళ్ళీ అధికారం కోసం పాకులాడుతు ప్రజల పై పడి మళ్ళీ దోపిడీచేయాలనిచూస్తున్నారన్నారు.ప్రజలు విజ్ఞ తతో ఆలోచించి ప్రతి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు సంతోషంగా ఎలాంటి బారం లేకుండా జీవించాలంటే కమ్యునిస్టు పార్టీల ను గెలిపించాలని ఆయన కోరారు.మళ్ళీ ఈ భూర్జువ పార్టీలే అధికారం లోకి వస్తే ఎం ఎల్ ఏ లు మంత్రుల వరకు కోట్లు సంపాదించి వెనుకేసుకోడం తప్ప సామాన్య మధ్య పేద వర్గాలకు భూములు కూడా ఇవ్వరని ఆయన ఆరోపించారు.సైదాపురం మండలం లో అక్రమంగా జరుగుతున్న మైనింగ్ దోపిడీ అధికార పార్టీ అండ తోనే నాయకులు దోచుకుంటున్నారని అక్రమ మైనింగ్ ను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కె రమేష్,జిల్లా కార్యదర్శి అంకన్న,జిల్లా నాయకులు సుధా,సంజీవ,గ్రామ నాయకులు వెంకటయ్య,సాంబయ్య,లక్ష్మయ్య,రమణయ్య లు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా పౌర సరఫరాల అధికారి కే.రఘురాం



లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 22 తరణం విలేఖరిచౌక దుకాణాలకు సరఫరా చేయు నిత్యావసర సరుకులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల అధికారి కె రఘురాం పేర్కొన్నారు.మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె పౌరసరఫరాల గోదామును గురువారం ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాంలో నిల్వ ఉన్నటువంటి బియ్యము,చక్కెర,కంది బేడలు,గోధుమపిండి, అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ చేయు టేక్ హోమ్ రేషన్ కంది బేడలు,పామ్ ఆయిల్,3కేజీ ల బియ్యం మరియు మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేయు రాగి పిండి,బెల్లం పొడి తదితర వస్తువుల నాణ్యతలను,నిలువల తయారీ తేదీ మరియు గడువు సమయంలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఒక్క చౌక దుకాణానికి బియ్యంను కచ్చితంగా తూకాలు వేసి పంపిణీ చేయాలని గోదాము ఇన్చార్జి కు ఆదేశించారు.అనంతరం గోదాము దస్త్రాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జి మల్లికార్జున బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం.




కమలాపురం, ఫిబ్రవరి 23(తరణం విలేకరి) వైయస్సార్ ప్రభుత్వంలో సచివాల వ్యవస్థలో వాలంటరీ వ్యవస్థ ఏర్పాటుచేసి మన ముఖ్యమంత్రి ఏర్పాట్లు చేసిన నవరత్నాల పథకాలను అర్హులుగా ఉన్నటువంటి ఒక కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేయడంలో వాలంటరీ లు ప్రముఖ పాత్ర పోషించారని వారు చేసిన సేవలను గుర్తించి సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరము వాలంటరీ కి వందనం కార్యక్రమం ద్వారా



వారి సేవలకు అవార్డులు ప్రధానం చేయడం జరుగుతూ వస్తుంది అని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు.కమలాపురం నియోజకవర్గం లోనివి. యన్ పల్లె . ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన వాలంటరీగా వందనం కార్యక్రమంలో గ్రామ వార్డ్ వాలంటీర్ల సేవలకు సేవ వజ్ర -సేవ రత్న సేవ మిత్ర పురస్కరలను అందజేసి వాలంటీర్లనుశాలువా తో సన్మానం చేసిపురస్కారాలను ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిఅందజేశారు ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ రఘునాథ్ రెడ్డి మండలఅధికారులు, వైఎస్ఆర్సిపిమండల పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మాతంగిదేవి నూతన దేవాలయం మహోత్స వంలో పాల్గొన్న పుత్తా

## పుష్పగిరి పీఠాధిపతుల ఆశీర్వచనాలు.



కమలాపురం, ఫిబ్రవరి 23(తరణం విలేఖరి)కమలాపురం నియోజకవర్గంచెన్నూరు మం. గోపవరం - పుష్పగిరి క్రాస్ రోడ్డువద్ద గురువారంశ్యామల మాతంగిదేవి నూతన దేవాలయం మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సతీ సమేతంగా పాల్గొన్నారు. అనంతరం పుష్పగిరి పుష్పగిరి మఠం పీఠాధిపతి విద్యాశంకర భారతి స్వామీజీ వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ గెలుపు తథ్యం- చలో సెక్రటేరియట్ అడ్డుకోవడం దారుణం

**-గుండ్లకుంట శ్రీరాములు, కడపజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు.**



కడప, చిన్న చౌక్' ఫిబ్రవరి- 22-( తరణం విలేఖరి)- ప్రజాసమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ నాయకులను అడ్డుకోవడం వారి హక్కులను కాలరాసినట్లేనని కడపజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు విజయవాడనుండి ఒకప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో భావసారూప్యత కలిగిన పార్టీలతోకలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని శ్రీరాములు ఆ ప్రకటన తెలిపారు. ఈనెల 23న వామపక్షపార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమావేశమవుతరన్నారు. చర్చల తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. విభజన హామీలు, రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 26 అనంతపురంలో నిర్వహించే బహిరంగ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోపాటు జాతీయస్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎ పిలో ఇక జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# . 31 వ డివిజన్లో వాలంటరీకి వందనం.



కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 23(తరణం విలేకరి) మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయం ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వాలంటీర్ల పనితీరును బట్టి సంవత్సరం ఒకసారి అవార్డు ప్రధానం చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా 31వ డివిజన్లో వైఎస్ఆర్సిపి నగర నాయకులు అహ్మద్ భాషా ముఖ్యఅతిథిగా హాజరై. వాలంటీర్లకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అజంతుల్లా ఖాన్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వారిని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించుకొనుటకు జగనన్న ఏర్పాటు చేసిన నవరత్నాలు పథకాలనుఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్హులు గా ఉండి ఏవైనా పథకాలు అందకపోతే వెంటనే వారికి ఆ పథకాలను ప్రజలకు అందజేయడంలో వాలంటీర్లు కీలక పాత్ర నిర్వహిస్తున్నారని అని కార్పొరేటర్ అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు అహ్మద్ భాష మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఈ నాలుగున్నర సంవత్సరంలో నవరత్నాల కార్యక్రమం ద్వారా 3 లక్షల63 వేల కోట్ల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా లక్ష అరవై మూడు వేల కోట్ల రూపాయలు ప్రజల కోసం జగనన్న ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగినది అని ఈ కార్యక్రమాలు అన్నిటికీ మూలం వాలంటరీ వ్యవస్థని వాలంటరీల ద్వారానే సర్వే చేయించి అర్హులకు ప్రభుత్వా0 ద్వారా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేయడంలో వాలంటీర్ల ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. అలా కష్టపడినవాలంటీర్లకు,వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా అవార్డులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గృహ కన్వీనర్లు భాస్కరరావు, జిలాని వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..



# వైసీపీ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రంలో వ్యవస్థలు నిర్వీర్యం

**నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవకుమార్ రెడ్డి**



నెల్లూరు ఫిబ్రవరి 22(తరణం బ్యూరో )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.షర్మిల ఆధ్వర్యంలో మెగా డీఎస్సీని నిరసిస్తూ ఛలో సెక్రటేరియర్ కార్యక్రమానికి వియజవాడకు బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్,నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డిని తన నివాసంలోనే నోటీసులు జారీ చేసి గృహనిర్బంధంలో నిర్బంధించిన బాలాజీ నగర్ పోలీసులు.విజయవాడలో జరిగే ఛలో సెక్రటేరియర్ కార్యక్రమానికి నెల్లూరు జిల్లాలో వున్న అన్నీ నియోజకవర్గాల్లో నుంచి నియోజకవర్గ ఇన్చార్జీలు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండలాధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు అందరూ ఖచ్చితంగా హాజరై పీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిల కలిసి సెక్రటేరియర్ ముట్టడి చేసి మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న దగా డీఎస్సీ నోటిఫికేషన్ను వెంటనే నేటి అధికార వైసీపీ ప్రభుత్వం ఉపసంహరించుకునే విధంగా ముఖ్యమంత్రిని డిమాండు చేసి రాష్ట్ర నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని ముందుగా ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు ఉదయం ప్రతీ ఒక్కరినీ విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆంధ్రరత్న భవనానికి వివిధ మార్గాల్లో పంపించి తన కారులో విజయవాడకు బయలు దేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డిని తన నివాసం వద్దే అడ్డగించుకొని చట్టపరమైన అనుమతులు లేని కారణంగా గృహనిర్బంధంలో వుండాలని నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేసిన నెల్లూరు పోలీసులు.ఈ సంధర్భంగా రాష్ట్రంలో అధికార వైకాపా పార్టీ పరిపాలనను అలాగే అక్రమ అరెస్టు పేరుతో గృహనిర్బంధంలో నిర్బంధిస్తున్న రాష్ట్ర పోలీసు యంత్రాగ చర్యలకు పత్రికా ప్రకటన ముఖంగా తీవ్రంగా ఖండిచిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కాంగ్రెస్ శ్రేణులు హౌస్ అరెస్టులో భాగంగా నెల్లూరు జిల్లాలో కూడా పెద్ద ఎత్తున జరగడం చూస్తుంటే అధికార వైసీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ వల్ల ఓటమి భయం కనిపిస్తుందని ఏద్దేవా చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్థుల పరిరక్షణ కమిటీ ఛైర్మన్ నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యం అవుతుందని,భారతరత్న బాబాసాహెబ్ డా.బి.అర్.అంబేద్కర్ రాజ్యాంగానికి విరుద్ధంగా రాజారెడ్డి ఫ్యాక్షన్ రాజ్యాంగం చెలామనిలోనికి తీసుకువచ్చి రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేయడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం నిరసన చేసే కాంగ్రెస్ శ్రేణులపై అరెస్టు అక్రమ కేసుల భయం చూపి గృహనిర్బంధంలో నిర్బండించడం హేయమైన చర్యగా వ్యాఖ్యానించారు.రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తే అవి తిరిగి చెడు ప్రభావాన్ని చూపిస్తాయనే విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలని., ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ ఒక్కరు తమ వాక్స్వాతంత్ర్యాన్ని వినియోగించుకునే అవకాశం రాజ్యాంగం అందరికీ కల్పించిందని.,రాజకీయాల్లో అధికారం ఏ ఒక్క రాజకీయ పార్టీల సొంతం కాదని., రాజకీయ పార్టీల కోసం పక్షపాత ధోరణితో పనిచేసే ప్రతి ప్రభుత్వ అధికారులు ఖచ్చితంగా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదివితే డీఎస్సీలో విజయం మీదే.

**డీఎస్సీ అభ్యర్థులకు కుట్టి మెటీరియల్ దోహదపడు తుంది.**





మదనపల్లె ఫిబ్రవరి 22, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :చిత్తూరు కుట్టి కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమారి సహకారంతో డియస్సి పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో స్థానిక గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కుట్టి కోచింగ్ సెంటర్ మ్యాథ్స్ సబ్జెక్టు నిపుణులు రామకృష్ణ,హెచ్.సి మరియు మోటివేటర్ రామ్మూర్తి, జనార్దన్ రెడ్డి, విశ్రాంత బ్యాంకు మేనేజర్ తిరుపతి రావు, రెడ్డెప్ప, తులసి నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సేవా దృక్పధంతో తాము పడిన కష్టాలు నేడు యువతకు దూరం చేయాలనే ఆశయంతో ఉచితంగా మెటీరియల్ అందిస్తున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ నైనారు మధుబాలను సంప్రదించి పది గ్రందాలయాల్లో మెటీరియల్స్ అందజేస్తూ డీఎస్సీకి సిద్ధమవుతున్న వారికి తమ వంతు సహకారం అందిస్తున్నా మన్నారు. ఈ మెటీయల్ ను చక్కగా చదివి సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజాన్ని తయారు చేసే మార్గదర్శి అవుతారని, కావున అభ్యర్థులు ప్రయత్నం లోపం లేకుండా కష్టపడి ఇష్టంగా చదివితే విజయం సొంతం అవుతుందని తెలిపారు. వసంత కుమారి మాట్లాడుతూ ఉద్యోగ ప్రయత్నాల్లో భాగంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత స్థానిక శాఖా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రం బియడ్ అభ్యర్థులకు మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బియడ్ అభ్యర్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి.

**- విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి,**

**- డీఈవో శివ ప్రకాష్ రెడ్డి.**

రాయచోటి ఫిబ్రవరి22 తరణం ప్రతినిధి మార్చిలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నందు ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమని జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోల సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యమైన భావనలపై, పట్టికలపై, పటాలపై వారికి తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిని కూడా ఉత్తీర్ణులను చేయవచ్చన్నారు.పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి కృషి, పట్టదలతో బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, ఎంఈఓ శ్రీనివాసులు, సాయి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బుజ్జి రెడ్డి, వైసిపి నాయకులు ప్రతాపరెడ్డి, ప్రముఖ లాయర్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు




# నా పరిధిలో ఉన్న గ్రామ సమస్యలు నా దృష్టి కి తీసుకొచ్చిన వెంటనే పరిష్కారం

**- సర్పంచ్ శ్రీనివాసులు**



పుల్లంపేట ఫిబ్రవరి 22 (తరణం విలేకరి)చాలా కాలం నుండి పుల్లంపేట మండలం నాగలపూర్ గట్టు లో ఉన్న ప్రజలకు నాసిరకమైన పైపులు ద్వారా నీళ్లు రాక ఇక్కట్లు పడుతున్నారు అని ఈ విషయం గ్రామ సర్పంచి ఆకేపాటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా సర్పంచి వెంటనే స్పందించి నాసి రకమైన పైపులు తీసేసి పెద్ద పైపులు వేసే నీరు అందించడమే నా లక్ష్యమని వారికి భరోసా ఇచ్చారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి నేను సాయి శక్తుల కృషి చేసి మీకు మేలు జరిగేంత వరకు నిద్రపోనని శ్రీనివాసులు అన్నారు నాగలమానవీధిలో త్వరలో పూర్తి చేస్తామన్నారు.

# లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలింగ్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు






కడప, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి-ఎస్ బాబా ఫకృద్దీన్ సూచనల మేరకు కడప నగరం జయ నగర్ కాలనీలో ఉన్న వై ఆర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలింగ్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెలి లా, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్నేహపూర్వక స్వభావం మరియు సోదర భావం, దేశభక్తి, ఫండమెంటల్ రైట్స్ అండ్ డ్యూటీస్, క్రిమినల్ మరియు సివిల్ కేసులు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ యొక్క నేషనల్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100, దిశ యాప్, ఫోక్సో చట్టము మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి.మనోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ యు భాగ్యవతి, ఉపాధ్యాయునిలు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

23.02_Thur-Tharanam 1-8.qxd 2/22/2024 7:13 PM Page 5



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవ అవగాహనా సదస్సు

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్క రించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల, కొండాపూర్ లో విద్యార్థులకు అవగాహనా సదస్సు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య పి.వారిజారాణి (తెలుగు శాఖ, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం) విచ్చేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె అనంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆచార్య పి.వారిజారాణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "నీతి, నిజాయితీ, మంచి నడవడిక నేర్పేది మాతృభాష, తల్లి భాషలేనిదే మానవజాతికి వికాసం లేదు. అన్య భాషలు ఎన్ని నేర్చుకున్నప్పటికి మాతృభాషలో ప్రావీణ్యుడు కాలేనివాడు విజ్ఞాన సముపార్జన చేయలేడు. అలాంటి తల్లి భాష నేడు తల్లడిల్లుతుంది, ప్రపంచ వ్యాప్తంగా వేలకొలది మాతృభాషలు కను మరుగయ్యే స్థితిలో ఉన్నాయంటూ యునెస్కో హెచ్చరిస్తుంది. ఆంగ్ల భాష అనే రోడ్ రోలర్ క్రింద పడి ఇప్పటికే మాతృభాషలెన్నో నలిగి కనుమరుగై పోయాయని యునెస్కో సర్వే తేల్చింది. మాతృభాషలను పరిరక్షించుకోవడానికి యునెస్కో వారు 1999 ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించి ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం 'బహుభాషా విద్య అనేది తరతరాల అభ్యాసానికి మూలస్తంభం', ప్రపంచ వ్యాప్తంగా వేల స్థానిక భాషలు

ఉన్నా, కొన్ని వందల భాషలకే విద్యా వ్యవస్థలో చోటు దక్కింది. ఈ రోజునే మాతృభాషా దినోత్సవంగా ఎన్నుకోవడానికి ప్రధాన కారణం, బంగ్లాదేశ్ లో తమ మాతృభాష అయిన బెంగాలీకి గుర్తింపు ఇవ్వాలని ఉద్యమించిన మాతృభాషా భిమానుల్లో నలుగురు బలి అవ్వడం జరిగింది. వారి జ్ఞాపకార్థం యునెస్కో వారు ఫిబ్రవరి 21ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది. స్వభాషలో విద్య ఉంటే స్వరాజ్యం ఎప్పుడో వచ్చేదని గాంధీజీ 1938లోనే చెప్పారు. మొదట నేర్చుకొనే మాతృభాషను ఇష్టపూర్వకంగా పటిష్టంగా నేర్చుకుంటే దాని ద్వారా ఇతర భాషలను కూడా అంత గట్టిగా నేర్చుకోగలరని మెఖంజీ వాకర్, సాదియా శీలన్, కీసర్ ఎట్ ఆల్ లాంటి భాషా పరిశోధకులు ఎనాడో చెప్పారు అని అన్నారు. ఆర్థిక, సాంకేతికాభివృద్ధుల కారణంగా విదేశాలలో అవకాశాలు పెరుగుతూ, విదేశాలలోని అవసరాలు మన దగ్గరకు వస్తూ ప్రస్తుతం ప్రపంచమంతా వసుదైక కుటుంబంలా తయారవుతూ ఒకే భాష, ఒకే సంస్కృతి అన్నట్టుగా మారుతుందిప్రపంచీకరణ వలన ప్రపంచమంతా మనకు దగ్గరవుతుండగా, మన భాష మాత్రం మనకు దూరమవుతుంది. భాష- సంస్కృతులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి, మారుతున్న మన సంస్కృతితో పాటు మన భాష కూడా మార్పులు చెందుతూ





ఉంటుందిఅని అన్నారు. జీవితంలో పైకి ఎదగాలంటే ఇతర భాషలు నేర్చుకోక తప్పదు. ఇతర భాషలను నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు. కాని వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూడటంతో పాటు మన మాతృభాషను పరిరక్షించుకోవాలిఅని అన్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో మాతృభాషను తప్పనిసరిగా ఒక సబ్జెక్టుగా అభ్యసించే విధంగా చట్టం రూపొందించబడింది. అభివృద్ధి చెందిన దేశాలైన చైనా, జపాన్, కొరియా, జర్మనీ మొదలైన దేశాలు తమ మాతృభాషలోనే విద్యా బోధన కానీ, శాస్త్ర, సాంకేతిక, అన్ని రంగాలలో మాతృభాషనే అనుసరిస్తున్నారు అని అన్నారు. వాటిని ఉదాహరణగా తీసుకుని మన దేశంలో కూడా మాతృభాషలను శాస్త్ర, సాంకేతిక రంగాలలో వినియోగంలోకి తేగలిగితే మన దేశంలోని మాతృభాషలు కూడా సజీవంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మనలోని భావాలను ఎదుటివారికి అర్థమయ్యేలా వివరించడానికి సులభంగా ఉంటుంది. భాష సాహిత్య వారసత్వ సంపదకు ఎంతో దోహదం చేస్తుంది. భాష నశించితే మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు మన ఉనికిని కూడా కోల్పోతాం, మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిమీదా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు శ్రీమతి కె.నాగలక్ష్మి, పుష్పలీల, ఎస్.స్వాతి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వాణి సాంబశివరావు, పాలం శ్రీను, జనార్ధన్, శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# జనప్రియ ఫేస్-1 నూతన కార్యవర్గం ఎన్నిక అధ్యక్షులుగా జయసూర్య



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్-1 కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శాంతయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ అధ్యక్షులు జయసూర్య, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మల్లేష్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీ సురేష్, మర్థమ్మ, ట్రెసరర్ శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీ ప్రభ, సభ్యులు సత్యనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, వాసుదేవ్, బ్రమయ్య, సాంబశివరావు, గణేష్, రమేష్ గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి, అభినదించరు. ఈ కార్యక్రమంలో జనప్రియ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు కృష్ణ ముదిరాజ్, వీరేందర్ గౌడ్, కూన సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఎంపిడిఓ రాములు వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న..ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్



పఠాన్ చేరు, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని ఇటీవల జిన్నారం మండలం ఎంపిడిఓ రాములు జిన్నారం మండలం నుండి బదిలీ అయ్యి వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన బదిలీ అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి ధమ్మగౌని రవీందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా ఎంపిడిఓ చేసిన సేవలను గుర్తుచేస్తూ మీలాంటి అధికారిని కోల్పోతున్నందుకు మేము ఎంతో బాధ పడుతున్నాం అని తెలిపారు. అలాగే నూతన ఎంపిడిఓ గా విధులు నిర్వహించబోతున్నారు అరుణ రెడ్డి ఎంపిడిఓ స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సంతోష్ కుమార్, రాములు, ఎంపీటీసీ జనాభాయి, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, కోరబోయిన నరేష్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ,తెలంగాణ పోలీసు శాఖకు వన్నె తేవాలి.

## .సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి
## సైబరాబాద్ లో ఎస్సీటిపిసి బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రారంభం
## శిక్షణలో ఎస్సీ టిపిసి లు సంస్థాగత విలువలను పాటించాలి
## వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి







శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని పరేడ్ గ్రౌండ్ లో సివిల్ ఎస్సీటిపిసి (స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్య అతిథిగా సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి విచ్చేసి ప్రసంగించారు. సివిల్ ఎస్సీటిపిసి లు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. 2024వ బ్యాచ్ కు చెందిన సిద్దిపేట, మెదక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నాలుగు యూనిట్ లకు చెందిన 196 మంది సివిల్ ఎస్సీటిపిసి లు ఈ నెల 21వ తేదీన సైబరాబాద్ లోని కమాండ్ ట్రైనింగ్ సెంటర్ లో రిపోర్ట్ చేశారు. వీరిలో సిద్దిపేట యూనిట్ కు చెందిన 59 మంది, మెదక్ యూనిట్ కు చెందిన 56 మంది, ఖమ్మం యూనిట్ కు చెందిన 54 మంది, భద్రాద్రి కొత్తగూడెం యూనిట్ కు చెందిన 27 మంది ఉన్నారు. వీరందరికీ సైబరాబాద్ సీటీసీ లో తొమ్మిది నెలల ట్రైనింగ్ ఉంటుంది.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ..ఎస్సీటిపిసి లు స్టైపండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్ బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. పోలీస్ నోటిఫికేషన్ వెలువడిన అనంతరం పోలీస్ ఉద్యోగ ఉత్తీర్ణత సాధించడం కోసం కొన్ని లక్షల మంది నిరుద్యోగులు అహోరాత్రులు కష్టపడి చదివి ఈవెంట్స్ ప్రాక్టీస్ చేస్తారన్నారు. అందులో కొందరికే ప్రజలకు సేవ చేసే అవకాశం వస్తుందన్నారు. మీరూ అందులో ఉన్నారన్నారు. తెలంగాణ పోలీసులకు బెస్ట్ పోలీస్ గా దేశంలోనే సముచిత స్థానం ఉందన్నారు. ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్న ఎస్సీటిపిసి లు ఖ్యాతిని ఉన్నతంగా నిలబెట్టాలన్నారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి ట్రైనింగ్ సమయం చక్కని అవకాశం అన్నారు. స్వీయ క్రమశిక్షణను పాటించాలి. నూతనంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీస్ వృత్తి ఉన్నతమైనదన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ట్రైనింగ్ సమయంలో ఇండోర్, అవుట్ డోర్ ట్రైనింగ్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అవుట్ డోర్ ట్రైనింగ్ లో భాగంగా యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్, డ్రిల్, ట్యాక్టికల్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, జీపీఎస్, వెపన్ ట్రైనింగ్ తదితర యాక్టివిటీస్ ఉంటాయన్నారు. ఇండోర్ ట్రైనింగ్ లో భాగంగా చట్టాలపై అవగాహన, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ, పిటిషన్లు రాయడం, క్రైమ్ నంబర్లు, సెక్షన్ లు, పోలీస్ అడ్మినిస్ట్రేషన్, జెండర్ సెన్సిటైజేషన్, వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్ ట్రైనింగ్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తారన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసి యూనిట్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సమర్థత, వృత్తి నైపుణ్యం, నీతి నిజాయితీ తో విధులు నిర్వర్తించాలన్నారు.అనంతరం సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్ మాట్లాడుతూ..పోలీస్ ఉద్యోగాన్ని సాధించిన అభ్యర్థులందరిని అభినందించారు. ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ పైనే మిగతా సర్వీస్ మొత్తం ఆధారపడి ఉంటుందన్నారు. ట్రైనింగ్ రూల్స్ అండ్ రేగులేషన్స్ అన్నీ పాటించాలన్నారు. సోషల్ మీడియా పట్ల జాగ్రత వహించాలన్నారు. కానిస్టేబుళ్లు క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేస్తారని, పోలీస్ డిపార్ట్ మెంట్ లో వారి పాత్ర కీలకమన్నారు. సీటీసీ లో ఇప్పటివరకు వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులకు ట్రైనింగ్ ఇచ్చారన్నారు. ట్రైనింగ్ లో కొత్త విషయాలను నేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. ట్రైనింగ్ లో ఏవైనా ఇబ్బందులు ఉంటే ట్రైనీ అభ్యర్థుల కోసం గ్రీవియెన్స్ కూడా ఏర్పాటు చేశామన్నారు.అనంతరం డీసీపీ సిటిసి ప్రిన్సిపల్ ఎల్ సి నాయక్ మాట్లాడుతూ..2008 లో సైబరాబాద్ లో సిటిసి ని ఏర్పాటు చేశారన్నారు. నాటి నుంచి విజయవంతంగా ఐదు బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ లు పూర్తి చేశామన్నారు. ట్రైనీ కానిస్టేబుళు విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేసి సైబరాబాద్ సీటీసీ కి మంచి పేరు తీసుకురావాలన్నారు. ట్రైనింగ్ లో సమయాన్ని వృథా చేయకుండా వివిధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.అనంతరం సీటీసీ ఏడీసీపీ వైస్ ప్రిన్సిపల్ రామచంద్రుడు మాట్లాడుతూ..ట్రైనింగ్ ని క్రమశిక్షణ తో పూర్తి చేసి తెలంగాణ పోలీస్ వ్యవస్థకు వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తో పాటు సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్, సిటిసి డీసీపీ ప్రిన్సిపల్ ఎల్సీ నాయక్, సిటిసి వైస్ ప్రిన్సిపల్ ఏడీసీపీ రామచంద్రుడు, ఏడీసీపీ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ షమీర్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏసీపీ ఇంద్రవర్ధన్, సిటిసి ఏసీపీ గంగారాం, సిటిసి ఇన్ స్పెక్టర్లు భాస్కర్, బాలరాజు, ఆర్ఐ లు, ఎస్ఐలు, సీటీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర జోగిని శ్యామల ఆధ్వర్యంలో బోనం ఊరేగింపు

## చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





పఠాన్ చేరు, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిది):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సమ్మక్క సారక్క జాతర మహోత్సవం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జోగిని శ్యామల నేతృత్వంలో బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..సమ్మక్క సారక్క జాతర సందర్భంగా ప్రతిసారి బోనం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఆధ్వర్యంలో జాతర కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుతు నాయకుడు రుస్వంత్ రెడ్డి, భక్తులు, కాలినీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మండల కేంద్రంలో పల్స్ పోలియో నివారణ పై అవగాహన

(మెదక్ జిల్లా) ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో గురువారం నాడు డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సబితా పాల్గొన్నారు అనంతరం డాక్టర్ రవికుమార్ ఎంపీపీ సబితా మాట్లాడుతూ మార్చి మూడు తారీకు నుండి పల్స్ పోలియో పిల్లల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మార్చి మూడవ తేదీ నుంచి ఆదివారం నుంచి మూడు రోజులు రోజులపాటు మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు మూడు రోజులపాటు నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండలంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ మొదటి రోజే 90 శాతం పూర్తి కావాలని సూచించారు మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండు రోజుల్లో పోలియో చుక్కలను వేయాలన్నారు పోలియో కేంద్రాలతో పాటు అక్కడక్కడ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు ప్రతి ఒక్కరు బాధ్యతగా చిన్న పిల్లల భవిష్యత్తు కొరకు ఆలోచించి పల్స్ పోయే పల్స్ పోలియో చుక్కల నివారణ విజయవంతం చేయవలసిందిగా మీడియా




ద్వారా కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్. ఎమ్మార్వో కరీం. ఎంపిటిసి సత్యనారాయణ. ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ దావకాన సిబ్బంది పాల్గొన్నారు

# సి సి రోడ్డుకు భూమి పూజ



ఖానాపూర్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో) మండలం లోని పాత పాత ఎల్లపూర్ గ్రామంలోఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ ఫ్లోర్ లీడర్ రాజూర సత్యం పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ లు భూమి పూజ చేసారు.త్వరలో పనులు పూర్తి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఇందులో తాజా మాజీ సర్పంచ్ చంద్రయ్య,మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, నాయకులు కంటం రవి ,గైని రాజేశ్వర్, రాజు, రాజేందర్ తది తరులు పాల్గొన్నారు.

# పోలీసులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు, హెడ్ కానిస్టేబుల్ రిమాండ్

## నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




నిర్మల్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో) విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిపోలీసు శాఖకు చెడ్డ పేరు తీసుకోస్తేఎంతటి వారినైన సహించేది లేదని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. గవర్నమెంట్ హాస్పిటల్లో అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు దురుసుగా వ్యవహరించారని హెడ్ కానిస్టేబుల్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. శాఖ పరమైన చర్యలు తీసుకొంటునట్లు తెలిపారు ప్రజలకు పోలీసులంటే గౌరవం పెరిగేలా కృషి చేయాలి తప్ప వృత్తికి కళంకం తేరాదని అన్నారు ఇలాంటివి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వానికి ప్రజలకు వారాదులుగా ఉంటూ శాంతి పద్ధతులను కాపాడాల్సిన పోలీసులు తప్పుచేసి సభ్య సమాజం ముందు చులకన కారాదని హితవు పలికారు

# ఇంటి పన్నులు 29 లోపు వసూలు చేయాలి అదనపు కలెక్టర్

## ఫైజాన్ అహ్మద్




నిర్మల్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో)ఇంటిపన్ను వసూలును ఈ నెల 29లోపు వందశాతం పూర్తి చేయాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లాలోగురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ పరిధుల్లోని మున్సిపల్ పన్ను వసూలుపై ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వందశాతం ఇంటి పన్ను వసూలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, అలాగే ఇంటిపన్నును వసూలు చేయాలనీ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈ నెల 29 వరకు పన్ను చెల్లించని యజమానులకు నోటీసులు జారీచేసి సీజ్ చేయాలని సూచించారు. అనంతరం మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలుపై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మల్,బైంసా, ఖానాపూర్ కమిషనర్లు సివిఎన్ రాజు, వెంకటేశ్వర్ రావు, మనోహర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులను పట్టించుకునేదెవరు ఎవరు






ఖానాపూర్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో) కులవృత్తులను నమ్ముకుంటే కూటికే కరువవుతున్నామని మట్టితో కుండలు, చిప్పలు గురిగి, దీపాలు తదితర వస్తువులు తయారు చేస్తున్న కుమ్మరి కులస్తులు ఏనాగంటి బుచ్చన్న ఆవేదన వ్యక్తం చేశారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన బుచ్చన్న గత 35 ఏళ్లుగా కులవృత్తిని నమ్ముకొని మట్టితో చేసిన పాత్రల్ని అంగలలో అమ్మి పొట్ట పోసుకుంటున్నారు దీనికి ఉపయోగించే మట్టిని కూడా చెరువులో తెచ్చుకోవటనికి అటవీ అధికారులు అనుమతించడం లేదని అలాగే వీటిని కాల్చడానికి కర్రలు కట్టేలు తెచ్చుకోవడానికి కూడా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు రెక్కాడి తే గాని బుక్కడని రోజులనతో కాలం వెళ్లబోస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తారు కులవృత్తులకు శిక్షణ నిమిత్తం గత జూన్ 2018 సంవత్సరంలో ఐదు రోజులపాటు పోచంపల్లి మండల్ తెల్లాపూర్ గ్రామం యాదగిరి బోనగిరి జిల్లాలో శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు దానికి సంబంధించిన సర్టిఫికెట్ను భద్రపరచుకున్న లాభం లేదన్నారు అనేకసార్లు సర్టిఫికెట్ తో సహా బ్యాంకుల చుట్టూ తిరిగి బీసీ కార్పొరేషన్ చుట్టూ తిరిగిన ఋణం ఎవ్వడానికిఎవరు కూడా ముందుకు రాలేదని పట్టించు కోలేదని ఆవేదన చెందారు కుల వృత్తులకు రుణాలు అంటూచెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమను పట్టించుకోవడంలేదని అన్నారు ఇప్పటికైనా లోన్ ఇప్పించాలని అన్నారు రోజురోజుకు అంతరించిపోతున్న వృత్తిని కొనసాగిస్తున్నానని అన్నారు ఇప్పటి తరానికి కూడా బ్యాంకు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తే శిక్షణ ఇచ్చి మట్టి కుండలు తయారీ సిద్ధం చేస్తానని బుచ్చన్న తెలిపారు కుండల తయారీకి అడవి నుండి మట్టి కర్రలు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చి తమకు అండగా నిలిస్తే ఈ తరానికి ఈ వృత్తిని నేర్పడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు స్థానిక శాసనసభ్యులు బొజ్జు పటేల్ మండల స్థాయి నాయకులను కోరుతున్నారు

# ప్రతిష్టాపనకు సిద్ధమైన శివ పంచాయతన దేవత క్షేత్రం

## హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ స్వామి రాక






ఖానాపూర్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో) పవిత్ర ఉత్తర వాహిని గౌతమి గోదావరినది తీరాన నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామంలో భక్తాదులతో నిర్మించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన శివపంచాయత దేవత ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభం కానుంది సకల చరాచర సృష్టికి మూలాధారం ఆ పరమేశ్వరుడే శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్న నానుడి నిజమైంది అనేకమంది భక్తాదుల ప్రేరణతో గత రెండు సంవత్సరాలుగా శ్రమించి ప్రశాంతమైన వాతావరణంలో శివాలయం నిర్మించడం జరిగింది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24నుండి 28 వరకు జరుగుతుంది ప్రతిష్టాపన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ హంపి విరుగుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆశీస్సులతో కార్యక్రమాలు జరుగుతాయని ఇందులో భాగంగా శనివారం నూతన విగ్రహ గ్రామ ప్రదక్షణ అనంతరం గురు ప్రార్ధన గణపతి పూజ స్థాపన యాగశాల ప్రవేశం వాస్తు బలి నవగ్రహ జలాధివాసం హెూమాలు నిర్మించడం జరుగుతుందనితెలిపారు వేద పండితులు బ్రహ్మశ్రీ నిమ్మగడ్డ సందీప్ శర్మ పంచముఖ హనుమాన్ ఉపాసకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మస్కాపూర్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీ తెలిపింది. 25 ఆదివారం మహాసౌర అరుణ హెూమం నవ కలశ స్థాపనం మంత్రపుష్పం తో పాటు 26 సోమవారం నాగ సుబ్రహ్మణ్య విశేష పూజ మహా లింగార్చన తో పాటు తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు సుబ్రహ్మణ్య మహా హెూమం వల్ల సంతానం లేని స్త్రీలకు మోక్షం కలుగుతుందని పండితులు తెలిపారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని సుబ్రమణ్య స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు 27 మంగళవారం అష్ట భైరవ సహిత చండీ హెూమం ముత్తైదువులచే కుంకుమార్చన జరుగుతుందన్నారు 28 బుధవారం గణపతి పూజ కళాన్యాస అంగసంబర శాంతి పౌష్టిక హెూమాలు మూలమంత్ర హెూమాలు జరుగుతాయని శ్రీశ్రీశ్రీ హంపి నిరుపాక్ష విద్యారణ్య స్వామి కరకములచే యంత్రస్థాపన మూర్తి ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట పూర్ణాహుతి జరుగుతుందిఅన్నారు అదేరోజు జాతర మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు మస్కాపూర్ శ్రీ పార్వతి రాజరాజేశ్వర పంచాయతన దేవతా ఆలయ కమిటీ తెలిపింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివపార్వతుల కరుణ కటాక్షాలు పొందాలని కోరుతున్నారు రానున్న శివరాత్రి ని దృష్టిలో ఉంచుకొని ఈ ఆలయాన్ని కన్నుల పండగగా స్వామి వారి విగ్రహాలను ప్రత్యేక రీతిలో తయారు చేయించి మహాలింగాన్ని ప్రతిష్ట చేస్తున్నామన్నారు

# భారత రత్న అబుల్ కలాం ఆజాద్ 66 వ వర్థంతి ఆశయాలు నెరవేర్చాలి



ఖానాపూర్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో) స్వాతంత్ర్య సమర యోధులు భారత తొలి విద్య శాఖ మంత్రి,భారత రత్న అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోనిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం ఆజాద్ చిత్ర పటానికి పులా మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమన్నీ ఉద్దేశించి రాజురా సత్యం షబ్బీర్ పాషా లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మౌలానా ఆజాద్ లాంటీ అనేక ఉద్యమాలు చేశారన్నారు అలనాడు ఏర్పడిన తొలి కేబినెట్ లో అబుల్ కాలం ఆజాద్ భారత తొలి విద్య మంత్రి గా నిగామితులై ఎన్నో విద్య సంస్కరణలు ప్రవేశ పెట్టారన్నారు దీనికోసం భారత రత్న గా అభివర్ణించారన్నారు ఆ మహనీయుడి దేశ సేవలను స్మరించుకుంటు ఘన నివాళులు అర్పించారు యువకులు ఆ విద్యావేత్త బాటలో నడిచి విద్య వేత్తలు కలవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఖానాపూర్ తహసీల్దార్ శివరాజ్, మణి రాం,తాజా మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా, టి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పరిమీ సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు సలీం ఖాన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్,సీనియర్ నాయకులు జహీర్ అహ్మద్, కదర్ల గంగ నర్సయ్య,కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షులు షౌకత్ పాషా, సయ్యద్ ఆయుబ్,మీర్జా బేగ్,రియాజ్ ఖాన్, టి ఆర్ ఎస్ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ దానిష్, సయ్యద్ ఫహీం,షఫీ,ఎం ఐ ఎం నాయకులుఅఖీల్,అఫ్సర్,శారునాయకులు పరంకుశం శ్రీనివాస్,శేషాద్రి, ముజీబ్ మైస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నిర్మల్ ఫిబ్రవరి 22(తరణం బ్యూరో)రాబోవు పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల కోసం 1564 బ్యాలెట్ యూనిట్లు, 1067 కంట్రోల్ యూనిట్లు, 1322 వీవీ ఫ్యాట్ ల మొదటి దశ తనిఖీలు నిర్వహించి పూర్తీ చేయడం జరిగిందని తెలిపారు. జాబితాలను రాజకీయ పార్టీలకు అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లాకు అదనంగా కేటాయించబడిన ఈవిఎం తనిఖీలు ఈ నెల 26 నుండి ప్రారంభమవుతాయని, రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని సూచించారు. అలాగే తుది ఓటర్ల జాబితాను ఈ నెల 8 న ప్రచురించడం జరిగిందని, నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలలోని 922 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లుగా 379880 మహిళలు, 353786 పురుషులు, 51 ఇతరులు ఉన్నారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 పూరించి ఓటరుగా నమోదు చేసుకోవాలి కలెక్టర్ ఆశిష్ సూచించారు ఓటరు జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నకిలీ, మరణించిన వంటి ఓటర్లను తొలగించడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు ఆయా పార్టీలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్ మోహన్, శ్రావణ్ రెడ్డి, రవి కుమార్, సయ్యద్ హైదర్, గంద్రత్ రమేష్, సయ్యద్ మజార్, సిరికొండ రమేష్, నూతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు సత్వర పరిష్కారం..

## కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు ఫిబ్రవరి 22(తరణం బ్యూరో )వివిధ స్థాయిల్లో ఉన్న భూసమస్యలను పరిష్కరించుటకు సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఆత్మకూరు నియోజకవర్గ రెవెన్యూ సమస్యలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్డీవో, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించుచున్న జగనన్నకు చెబుదాం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవిన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సంగంలో పోరంబోకు భూములను కన్వర్ట్ చేసి పట్టాలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ చెప్పారు. గత సమావేశం నిర్ణయాలను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షించారు. పురోగతిలో ఉన్న పలు భూ సమస్యలను నిర్దేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోషనల్ ఖాతాలను ప్రారంభించుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, ఖాతా తెరచుటకు సమస్యలున్న గ్రామాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సాదాబైనామ, ఇనామ్ భూములు, మొదలగు భూసంబంధ సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలన్నారు. అదేవిధంగా సాగుబడిలో ఉన్న భూమికి అర్హతల మేరకు హక్కు కల్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కరించే క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు.ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాలకు నూతనంగా నియమితులైన తాసిల్దార్లు కూడా వివిధ స్థాయిల్లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గత తాసిల్దార్లు కొనసాగించిన ప్రక్రియను జాప్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లి వేగంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత , జిల్లా ల్యాండ్ సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# హక్కులను అడిగితే కాల్చి చంపుతారా...?

## రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడులు దుర్మార్గం
## ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి



రాయచోటి ఫిబ్రవరి22 తరణం ప్రతినిధి హక్కులను అడిగితే అన్యాయంగా రైతులను కాల్చి చంపుతారా...సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం దాడులు దుర్మార్గమని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి అన్నారు.రైతులపైకేంద్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన ఆలోచనలు మానుకోవాలని కోరుతూ గురువారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రాయచోటి తహసిల్దార్ జయన్నకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా వ్యాప్తంగా ఉన్న రైతులందరూ అన్ని రాష్ట్రాల నుంచి కదలి వచ్చి హక్కులను ప్రభుత్వాలకు తెలియజేసేందుకు ఢిల్లీకి వచ్చిన రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం చేసిన దాడిలో శివకర సింగ్ అనే రైతు చనిపోవడం,మరో 60 మంది రైతులకు గాయాలయ్యాయన్నారు.అయితే డాక్టర్ స్వామినాథన్ ప్రవేశపెట్టిన హక్కులు సాధించుకోవాలని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన రైతులు,రైతు సంఘాలు అక్కడికి రావాలని ప్రయత్నం చేస్తే దుర్మార్గంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారిపైన గ్యాస్ పైపులతో స్ప్రే చేయడం,పోలీసు వారి చేత కాల్పులు జరపడం పద్ధతేనా అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అయ్యా మోడీ గారు ఆదానీ,అంబానీలకు ఇండియాను దోచిపెడుతున్న నీవు ఆకలేస్తే అన్నం పెట్టే రైతుకు దుర్మార్గం చేస్తావా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదానీ,అంబానీలు చేసిన అప్పు ఎంత,రైతుల అడుగుతున్న సమస్యలు ఎంతనో ఒక సారి ప్రధాని మోడీ ఆలోచించుకోవాలన్నారు.ఇప్పటికైనా మీరు పెట్టిన పరీక్షలు అన్నిటికీ కూడా పోరాటాలు చేస్తూనే ఒకవైపు రైతుల కుటుంబాలు నష్టపోతూనే హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న రైతులను గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అతి త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రైతుల పాపాలు తగిలి కొట్టుకునే పోయే సమయం కూడా తొందరలోనే ఉందన్నారు.ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతుల అడుగుతున్న న్యాయమైన కోరికలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామచంద్రారెడ్డి,వెంకటేష్,గోపాల్,నాగయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నడకలు నేర్పిన నేత వైఎస్ఆర్: ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి.

## వైఎస్ఆర్ విగ్రహావిష్కరణలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి,జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి





రాయచోటి ఫిబ్రవరి 22 తరణం ప్రతినిధి అభివృద్ధి, సంక్షేమానికి పెట్టింది పేరు వైఎస్ఆర్ అని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలంలోని కేసాపురం గ్రామం రెడ్డివారిపల్లె క్రాస్ లో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకుడు నిరంజన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవైఎస్ఆర్ విగ్రహావిష్కరణలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలోని ఎన్నో నీటి ప్రాజెక్ట్ లతో పాటు మన ప్రాంతంలోని వెలిగల్లు, జరికోన, శ్రీనివాస పురం ప్రాజెక్ట్ లను నిర్మించిన ఘనత ఆ మహానేతకే దక్కుతుందన్నారు. మన రాయచోటి వాసులపై వైఎస్ఆర్ ప్రత్యేక అభిమానం చూపేవారని ఆయన గుర్తు చేశారు. రాయచోటి పట్టణ దాహార్తిని తీర్చారని, రింగ్ రోడ్డు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తో పాటు ఎన్నో విద్యా సంస్థలు, అభివృద్ధి పనులు చేసారని ఆయన గుర్తు చేసుకున్నారు. రైతుల గుండెల్లో నాడు రాజన్న, నేడు జగనన్న లకే స్థానం దక్కిందన్నారు. పేదలకు దేవదులాగా నిలిచి, అపరభగిరధుడుగా మహనేత వైఎస్ఆర్ పేరొందారన్నారు. ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహానాయకుడు వైయస్సార్ అని తెలిపారు.రైతుల, విద్యార్థుల, బడుగుబలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు.మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు. వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను ప్రతి వైఎస్ఆర్ సిపి అభిమానులు ,కార్యకర్తలు సాధించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వారి తండ్రి తరహాలోనే మరింత మంచి పాలన అందిస్తున్నారన్నారు.రైతును రాజును చేసింది మహనేత వైఎస్ఆరే నని అన్నారువైఎస్ఆర్ జోహార్ అంటూ పెద్దఎత్తున కార్యకర్తలు నినదించారు. వైస్ ఎంపిపిలు బీదగాని శ్యామల, ఎజాస్ అలీ ఖాన్, సర్పంచ్ మంజుల,మాజీ ఎంపిటిసి రెడ్డెప్ప, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, సుధాకర్, చిన్న మల్లికార్జున,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప,రామాంజులు, శివారెడ్డి,సంకర్, రాజగోపాల్, ఖాజా మోహిద్దీన్,దసరధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వాలంటీర్లు...

## ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి ఫిబ్రవరి22 తరణం ప్రతినిధి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన సాగుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జరిగిన చిన్నమండెం మండల పరిధిలోని నాల్గవ ఏడాది వాలంటీర్లకు వందనం- గ్రామ,వార్డు వాలంటీర్ల సేవలకు సేవామిత్ర-సేవా రత్న- సేవా వజ్ర పురస్కారాల ప్రదానోత్సవంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర మూడు కేటగిరీల్లో ప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది అవార్డులుతో సత్కరిస్తోందన్నారు.జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.వివక్ష , అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డ్ వాలంటీర్లు తమ పరిధిలోని కుటుంభాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందివ్వాలన్నారు.57 నెలల్లో విప్లవాత్మక మార్పులు.ఈ ప్రభుత్వంలో జరిగిన మేలును సంక్షేమ పథకాల లబ్దిదారులే ప్రచారం చేయాలి 57 నెలల జగనన్న పాలనలో కనీవినీ ఎరుగని విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. జగనన్న ప్రతి అక్కచెల్లెమ్మ హృదయాన్ని తట్టారని,ప్రతి రైతన్న మనసులో నిలిచారన్నారు.ప్రతి అవ్వాతాత చిక్కటి చిరునవ్వు ల్లో నిలిచారన్నారు.చదువుకుంటున్న ప్రతి పిల్లాడి మనసులో నిలిచారన్నారు.ఈ పథకాలను అందుకున్న ప్రతి ఒక్క కుటుంబం జగనన్న కు ఒక స్టార్ క్యాంపెయినర్గా వారందరూ ఇంటిలోనుంచి బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైయస్సార్సీపీకి ప్రజలు 2019లో ఒక్కసారి అధికార మిస్తేనే, మొదటిసారి ఛాన్స్ ఇస్తేనే, రైతులకు అదనంగా ఇంతకముందు రైతన్నలు ఎప్పుడూ చూడని విధంగా, రైతు భరోసాను జగన్ అందించారన్నారు.గ్రామాలలో రైతులను చేయిపట్టుకుని నడిపించే రైతుభరోసా కేంద్రాలను గ్రామస్థాయిలోకి తీసుకువచ్చి ఇచ్చారని, పగటిపూటే రైతన్నలకు తొమ్మది గంటలపాటు ఉచిత విద్యుత్ ను అందించారన్నారు. మొట్టమొదటిసారిగా ఏ సీజన్లో నష్టం జరిగితే ఈ సీజన్ ముగిసేలోగానే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వడం మొదలుపెట్టింది కూడా జగనన్నే నన్నారు.రైతన్నకు మొట్టమొదటిసారిగా ఎప్పుడూ జరగనివిధంగా ఉచితంగా పంటల బీమా ఇస్తున్నది కూడా ఈప్రభుత్వమేనన్నారు. రైతులకు తోడుగా ఉంటూ ఆదుకునే కార్యక్రమాలు జగన్ పాలనలోనే జరిగాయని, ఈ పథకాలన్నీ ప్రతి రైతన్నకు కొనసాగాలన్నా, రైతులను పీడించే బాబు మార్క్ దళారీ వ్యవస్థ మళ్లీ రాకూడదన్నా అందుకోసం ప్రతి ఒక్క రైతన్న ప్రచార సారధులుగా వ్యవహరించి ఇంకో వందమందికి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ సంక్షేమ పథకాల లబ్దిదారులే జగనన్న కు స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఇప్పుడు జరుగుచున్న ఎన్నికలు మాట నిలబెట్టు కున్న జగన్ కు- మాట తప్పడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు మధ్య. ఇప్పుడు జరుగుచున్న ఎన్నికలు మాట నిలబెట్టుకున్న జగన్ కు- మాట తప్పడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు మధ్య జరుగుచున్నాయన్నారు.ఈ యుద్ధం విశ్వసనీయతకు, వంచనకు మధ్య జరగపోతొందన్నారు.ఈ యుద్ధంలో పేదవాడి భవిష్యత్ కొరకు, పేదవాడి తరపున నిలబడడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.ఫ్యాన్ ఇంట్లో- సైకిల్ బయట- తాగేసిన గ్లాసు సింక్లో ఉండాలి. ప్రతి ఇంటికీ వెళ్లినప్పుడు వారి చిరునవ్వుల మధ్య ఆ అవ్వాతాతలకు,అక్కచెల్లెమ్మలకు ప్రచార సారధులు చెప్పాలని ఫ్యాను ఎప్పుడూ ఇంట్లోనే ఉండాలి. సైకిల్ ఎప్పుడూ బయటే ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎప్పుడూ సింక్లోనే ఉండాలని ,ప్రతి ఒక్కరికీ అర్థం అయ్యేలా చెప్పాలని ఆయన కోరారుచంద్రబాబు హయాంలో శాశ్వత అభివృద్ధి పథకం ఒకటైన ఉందా. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, పీజు రీయంబర్స్ మెంట్,ఉచిత విద్యుత్, 108,104 పథకాలు ప్రవేశ పెట్టారన్నారు.జగన్ పాలనలో సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు ,అమ్మఒడి,డ్వాక్రా రుణమాఫీ, చేయూత,రైతు బరోసా తదితర పథకాలును పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు. నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకు పది పోర్టుల అభివృద్ధి , వైజాగ్ ను పారిశ్రామికంగా సీఎం జగన్ అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. చంద్రబాబు హయాంలో చెప్పుకునేదానికి శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ప్రశించారు.ఈ ప్రభుత్వంలో మేలు జరిగిఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్. ఈ ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే మద్దతుగా నిలవాలన్న వ్యక్తి సీఎం జగన్ అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ విధంగా చెప్పే వ్యక్తిని ఎక్కడా చూసి ఉండమన్నారు అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు .జగన్ ఎన్నికల కురుక్షేత్రంలో అభిమన్యుడు కాదు... అర్జునుడు.. ప్రతి అక్క, చెల్లెమ్మ, అన్న, తమ్ముడు, అవ్వ, తాతల్లో , ప్రభుత్వ పథకాల లబ్ది దారులలో కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైన పాండవ సైన్యం, సేనాధిపతులు కనిపిస్తున్నారన్నారు. ఇక్కడ పాండవ సైన్యం కనిపిస్తుంటే.. అక్కడ కౌరవ సైన్యం ఉందన్నారు. వారి సైన్యంలో దుష్ట చతుష్టయం ఉందని వారి వ్యూహాలు, కుట్రలు, కుతంత్రాలు మోసపూరిత వాగ్దానాలు, ఎత్తులు, పొత్తులు, చిత్తుల పద్మవ్యూహంలా కనిపిస్తోందని, పద్మవ్యూహంలో చిక్కుకొని బలైపోవడానికి ఇక్కడ ఉన్నది అభిమన్యుడు కాదు,జగన్ అని అన్నారు. ఈ అర్జునుడికి ప్రజలందరి తోడు కృష్ణుడి రూపేణా అండదండలున్నాయన్నారు.జై జగన్..జయహో వాలంటీర్ నినాదాలు. జైజగన్..జయహో వాలంటీర్ అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి నినదించడంతో సమావేశ హాల్ హోరెత్తింది. వాలంటీర్లుకు శ్రీకాంత్ రెడ్డి వందనాలు తెలిపారు.రానున్న ఎన్నికల్లో సమిష్టిగా చిన్నమండెం సత్తా చాటుదాం: జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డిజగన్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ది అందిందని జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాధ రెడ్డి అన్నారు.ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి,పట్టుదల తో చిన్నమండెం మండలంతో పాటు నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను హామీలను తొంభై తొమ్మిది శాతానికి పైగా జగన్ అమలు చేశారన్నారు.రానున్న ఎన్నికల్లో సమిష్టిగా వైఎస్ఆర్ సిపి కి మంచి మెజారిటీతో చిన్నమండెం సత్తా చాటుదామన్నారు. సీఎం గా జగన్, ఎంఎల్ఏ గా శ్రీకాంత్, ఎంపీ గా మిథున్ లను మరిసారి గెలిపించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు.ప్రతి వాలంటీర్ ను పేరు పేరునా పలుకరిస్తూ శ్రీకాంత్ రెడ్డి సన్మానం...ప్రతి వాలంటీర్ ను శ్రీకాంత్ రెడ్డి పేరు పేరునా పలుకరించారు. ప్రతి వాలంటీర్ కు శ్రీకాంత్ రెడ్డి , దేవనాధ రెడ్డి లుసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,వైసీపీ నాయకులు బాబు రెడ్డి, నిరంజన్ రెడ్డి,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, ఎంపీటీసీలు ఎజాస్ అలీ ఖాన్,రమేష్, శ్యామ్ చంద్ర,శ్రీరాములు, రమణ, సర్పంచులు నజీర్ భాషా, లక్ష్మి రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, ముసల్ రెడ్డి, అఫ్రోజ్, మంజుల, దామోదర్, మాజీ సర్పంచ్ లు సలీం, అమ్మాజీ, జేసీ యస్ మండల కన్వీనర్ అంజనప్ప, పార్టీ నాయకులు గురివి రెడ్డి,శేషా రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాజా రెడ్డి, గంగులయ్య, రాయుడు, మురళీ,జేసీబి శేఖర్, చంద్రపాల్, సుధాకర్, దశరథ , ఖాజా ఖాన్, జయ శంకర్ రెడ్డి, బయారెడ్డి, మహమ్మద్ షరీఫ్ , సాయి పీర్,వెంకట రమణ రెడ్డి, ఫయాజ్,కళ్లు వెంకట రమణ,ఆంజనేయులు,విశ్వనాథ్ రెడ్డి,యహియా ఖాన్, సజాదు, బురాన్ ఖాన్, సుగతుళ్ళ,అబ్రు, సుదర్శన్ బాబు, ఖదీర్ సచివాలయ సిబ్బంది, గ్రామ వలేంటరీలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ఇంటి వద్దకే పరిపాలన తీసుకొచ్చిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



నెల్లూరు ఫిబ్రవరి22(తరణం బ్యూరో )ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఎటువంటి లంచాలకు, వివక్షకు తావు లేకుండా ప్రభుత్వ పరిపాలనను ప్రజల గడప వద్దకు తీసుకొచ్చేలా ముఖ్యమంత్రి విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణ మండపంలో సర్వేపల్లి నియోజకవర్గం ఐదు మండలాల్లోని 89 సచివాలయాల పరిధిలోని వాలంటీర్లకు అభినందన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందించడంలో వాలంటీర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. సమాజసేవ దృక్పథంతో మనస్ఫూర్తిగా పనిచేస్తున్న వాలంటీర్లను గౌరవించడం సముచితంగా ఉంటుందన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశంతో కష్టపడి పని చేసి ప్రజలకు విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి, ప్రతి సంవత్సరం వారికి సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్ర అవార్డులతో సత్కరించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సేవా వజ్ర క్రింద ప్రతి నియోజకవర్గంలో ఐదుగురిని ఎంపిక చేసి వారికి 30 వేల రూపాయల పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాన్ని మెడల్ ను బహుకరిస్తున్నారని, సేవ రత్న క్రింద 25 మందిని ఎంపిక చేసి 20వేల రూపాయలు పారితోషికం, సేవా మిత్రా క్రింద 10వేల రూపాయల పారితోషికం మూడు దఫాలుగా అందించారని, నాలుగవ సంవత్సరంలో వాలంటీర్లు ప్రతిభా, పాటవాలను గుర్తించి ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు సేవా వజ్ర అవార్డును పొందుతున్న వారికి 45 వేల రూపాయల పారితోషికం సేవా రత్న అవార్డును పొందుతున్న వారికి 30 వేల రూపాయల పారితోషికం సేవా మిత్ర పొందుతున్న వారికి 15 వేల రూపాయలు పారితోషికం 50 శాతం మేర పెంచి ఇచ్చామని తెలిపారు. వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు అర్హులైన వారిని గుర్తించడంలోనూ వారికి ఆ ఫలాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని, వారిని అభినందించడం అతిశయోక్తి కాదన్నారు. ముఖ్యంగా అర్హత గల వృద్ధులకు పింఛను ప్రతినెల ఒకటవ తారీఖున వారి ఇంటికెళ్లి తలుపు తట్టి నగదును అందిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడం ద్వారా ప్రజల మన్ననలను పొందిందని, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న వాలంటీర్ వ్యవస్థ విధానాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ విధానానికి నీలి నీడలు కమ్ముకునే విధంగా ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయని, వాలంటీర్ వ్యవస్థను ఎన్నికల ప్రచారానికి వాడుకోవడం ప్రభుత్వ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్హత గల పథకాలను అందించడమే ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చేంత వరకు వాలంటీర్లు ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం కొనసాగిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం, మనుబోలు, టి.పి. గూడూరు, పొదలకూరు, ముత్తుకూరు, మండలాల్లోని అధికారులు, సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థినిలు పట్టించుకోని వైవియు అధికారులు

**-రిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను,న్యాయం చేయాలని వైవియు వద్ద ఆందోళన**

**-సంవత్సరాల తరబడి హాస్టళ్ళలో పరిస్థితులు అధ్వానంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు.**

**-విద్యార్థుల సంక్షేమం పట్టని వైవియు అధికారులు**

**-పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న.**



కడప, చిన్నచౌకు, ఫిబ్రవరి- 22-( తరణం విలేఖరి)-యోగివేమన విశ్వవిద్యాలయంలో ఆహారం కలుషితమై తీవ్ర అస్వస్థకు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినీలను వైస్ ఛాన్సెలర్ చింత సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య, ఇతర అధికారులు పరామర్శించకపోవటం దారుణమని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న అన్నారు.గురువారం పిడియస్ యు రాయలసీమ ప్రాంత కార్యాలయంలో మాట్లాడుతూ.. క్యాంపస్ హాస్టల్స్ లో సంవత్సరాల తరబడి సమస్యలు నెలకొని ఉన్నాయని,పరిష్కరించాలని విద్యార్థులు అడుగుతున్నప్పటికి నామమాత్రంగా స్పందించడంతప్ప ఏమిచేయలేదని అన్నారు . విద్యార్థినిలు తిన్నఆహారం విషమయం కావడంతో ఆసుపత్రిపాలు కావడం చూస్తుంటే యూనివర్సిటీలో ఎంతటి అద్వాన్న పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. యూనివర్సిటీలోని అన్ని హాస్టల్స్ లో కూడా నాణ్యమైన ఆహారం పెట్టడంలేదని, నిర్లక్ష్య ధోరణితో అధికారులు, వర్కర్స్ వ్యవహరిస్తున్నారని దీని పర్యావసానం ఈ రోజు కలుషిత ఆహారం అని అన్నారు . ఇకనైనా ఎసి గదులలో ఉన్న యోగివేమన విద్యాలయం అధికారులు చింత సుధాకర్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్యలు అందించాలని అన్నారు. స్పందించకుంటే విద్యార్థులతో కలిసి ఆందోళనలను ఉధృతం చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్,పిడియస్ యు నగర కార్యదర్శి గణేష్ లు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాల లో 42 వ వార్షికోత్సవ వేడుకలు.

**ప్రతిభ కనబరిచిన విద్యార్థిలకు బహుమతులు ప్రదానం.**

**ప్రిన్సిపాల్ గోపతి బాల కృష్ణ మూర్తి.**



మదనపల్లె ఫిబ్రవరి 22, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :స్థానిక బాలికల జూనియర్ కళాశాల 42 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాల కృష్ణ మూర్తి స్పష్టం చేశారు. గురువారం జరిగిన ఈ వేడుకల్లో తోలుత సాంప్రదాయ బద్ధంగ సరస్వతి పూజ తో కార్యక్రమం ప్రారంబించి, కళాశాలలో 2022 - 23 విద్యా సంవత్సరం లో నియోజక వర్గ స్థాయి లో 2 ప్రదమ స్థానాలు, జిల్లా స్థాయిలో 2 ప్రదమ స్థానాలు విద్యార్థినులు సాదించడం ప్రవేటు, కార్పోరేటు కళాశాలలకు దీటుగా పలితాలు సాదించడం కళాశాల కె గర్వకారణమని ప్రిన్సిపాల్ గోపతి బాల కృష్ణ మూర్తి పేర్కొన్నారు. అలాగే నియోజక వర్గస్థాయిలో 15వేలు రుపాయలు ఇద్దరికి, జిల్లాస్థాయిలో 50 వేల రూపాయిలు ఇద్దరు విద్యార్థినులు సాదించారని చెప్పారు. నవోదయ, విద్యాలయ సంస్థల ద్వారా 35 మంది విద్యార్థినులకు, ఒకోక్కరికి 12 వేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్స్ అందించడం జరిగిందని వివరించారు. మలబార్ గోల్ట్ ద్వారా 20 మందికి స్కాలర్ షిప్స్ అందించడం జరిగిందని, 50 మందికి పూర్ బాయ్స్ ఫండ్ అందించడం జరిగిందన్నారు. ఎడ్యుకేషనల్ టూర్ ప్రొటానికల్ టూర్ నిర్వహించడం జరిగిందన్నారు. ఒక్కొక్క విద్యార్థికి జేఈఈ, నీట్ పరీక్షలకు అవసరమైన బుక్స్ 10వేల విలువైనవి అందించామని చెప్పారు. చక్కటి క్రమ శిక్షతో కూడిన భోధన, సౌకర్యాలతో మంచి విద్య ను అందిస్తు న్నామని తెలిపారు.ముఖ్య అతిథి సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ తల్లి, తండ్రి, గురువు, సమాజం, విద్యాలయం, దైవం వంటి విషయాలు బోచించారు. అనంతరం దుశ్శాలువతో సువేంద్ర రెడ్డిని ప్రిన్సిపాల్, సిబ్బంది సన్మానించారు.మాథ్స్ లెక్చరర్ మాలతి యంపిసి విద్యార్థినులకు, గంగయ్య, శ్రీదేవి సైన్స్ విద్యార్థినులకు, చంద్ర కళ నర్సింగ్ విద్యార్థినులకుబహు మతులు అందజేశారు. ఇంటర్ ప్రదమ సంవత్సరం లో 10 గ్రూపులలో 90 శాతం మర్కులు సాధించిన విద్యార్థినులకు మెడల్స్ అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# పదవ తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీనిఅరికటేంధుకు క్యూఆర్ సాంకేతికత....

## .....జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య ఫిబ్రవరి 22 (తరణం బ్యూరో) పదవ తరగతి ప్రశ్నా పత్రాల లీకేజీని అరికట్టడం కోసం పటిష్టమైన క్యూఆర్ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం వివిధ చర్యల ద్వారా అత్యంత పటిష్టవంతంగా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రశ్నాపత్రాల సీల్డ్ కవర్లను తెరిచేటప్పుడు సీసీ టీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం, పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం, ఫ్లయింగ్ స్క్వాడ్లు, వంటి అనేక చర్యల ద్వారా పరీక్షలను పటిష్టవంతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు ముద్రించే ప్రశ్నాపత్రాలలో క్యూఆర్ కోడ్ ముద్రించబడుతుందని, రాష్ట్రంలో పరీక్ష రాయబోయే ప్రతి విద్యార్థికి ఇవ్వబోయే ప్రశ్నాపత్రంలో క్యూఆర్ కోడ్ వేరువేరుగా ఉంటుందని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగి, ప్రశ్నాపత్రం లీకేజీ అయితే ఆ ప్రశ్న ప్రతి విద్యార్థి దగ్గర నుంచి లీక్ అయిందో క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఎవరూ ప్రశ్నాపత్రం లీకేజీకి పాల్పడవద్దని సూచించారు.

# కడప నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం.

**-చెత్తను సెక్రిగేట్ చేసి ఎరువుగా మార్చి రైతులకు ఉపయోగపడే విధంగా జరుగుతుంది.**

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష,**

**-నగర మేయర్ కే సురేష్ బాబు**



కడప ఫిబ్రవరి,22(తరణం బ్యూరో)కడప నగరాన్ని క్లీన్ నగరంగా, గ్రీన్ కడపగా తీర్చిదిద్దుతామనిరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు లు సంయుక్తంగా పేర్కొన్నారు.గురువారం స్థానిక పొట్లంపల్లి లో చెత్తను ఎరువుగా మార్చే మైక్రో ప్రాసెసింగ్ సెంటర్, జి టి ఎస్ సెంటర్ లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబుల చేతుల మీదుగా ప్రారంభించారు . ఎస్.బి. అంజాద్ భాష మాట్లాడుతూ కడప నగర అభివృద్ధిలో భాగంగా కడప నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దాలి క్లీన్ కడపగా గ్రీన్ కడప గా తీర్చిదిద్దాలని ఆలోచనలో భాగంగానే కడప నగరాన్ని 5 జోన్లుగా విభజించడం జరిగిందని ఐదు జోన్లకు సంబంధించి ప్రతి జోన్ కు ఒక జిటిఎస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జి టి ఎస్ సెంటర్ అంటే క్లాప్ కార్యక్రమం ద్వారా ఎదయితే వాహనం ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసి ఆ చెత్తను తీసుకొని వచ్చి సెక్రిగెట్ చేసి సెక్రిగేట్ చేసిన తర్వాత మైక్రో ప్రాసెసింగ్ సెంటర్ అని చెప్పి దాని పక్కనే ప్రతి జోన్లో కూడా ఒక మైక్రో ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేసి సెక్రిగెట్ చేసిన చెత్తను ఒక మిషన్ ముక్కలు ముక్కలుగా చేసి అక్కడ గుంతలను ఏర్పాటు చేసి చెత్తను వేసి ఆ గుంతలో పెరుగు, బెల్లం, నీరు పోసి సుమారుగా 45 రోజులపాటు మురగబెట్టడం జరుగుతుందని అన్నారు. అవన్నీ మొరగపెట్టి ఎండిన తర్వాత ఎరువుగా తయారు అవుతుందని అన్నారు. ఆ ఎరువును కొనుగోలు చేసే రైతులు మరెవరైనా వ్యవసాయం చేసేవారు ఉద్యాన పంటలను సాగు చేసేవారు రైతులు సోదరీ సోదరులందరూ కూడా ఎరువును ఇక్కడ నుండి కొనుగోలు చేసే పరిస్థితి అని అన్నారు. పనికి రాకుండా పోయే చెత్తను ఎరువుగా మార్చి మరల ఉపయోగంలోకి తీసుకుని వచ్చే విధంగా ఇంత పెద్ద ప్రాసెస్ ను ఏర్పాటు చేసి ఈరోజు కడప నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఐదు జోన్ల లో కూడా జోన్ కు ఒక జిటిఎస్ సెంటర్ ను ఒక కోటి 50 లక్షల రూపాయలతో జి టి ఎస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దాని పక్కనే మైక్రో ప్రాసెసింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి అది కూడా సుమారు కోటి రూపాయలతో రెండు యూనిట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడప నగరం నుండి వచ్చే చెత్తనంత అదేవిధంగా మైక్రో ప్రాసెసింగ్ సెంటర్ ఐదు జోన్లలో ఐదు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. కడప నగరంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఒక క్లీన్ నగరంగా గ్రీన్ కడపగా తయారు చేయాలని ఆలోచనలు భాగంగానే మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఇవన్నీ తీసుకొని రావడం జరుగుతుందని అన్నారు రాబోవు రోజుల్లో కూడా కడప నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్బి అంజాద్ బాషా తో పాటు నగర మేయర్ కే సురేష్ బాబు, కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, అజ్మతుళ్ల ఖాన్, రామకృష్ణారెడ్డి, పాకా సురేష్, మల్లికార్జున, సుదర్శన్ రెడ్డి, చెన్నయ్య, నాయకులు ఎస్బి అహ్మద్ బాషా, నారపరెడ్డి సుబ్బారెడ్డి, జయచంద్ర రెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అధికారులు అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు

## కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి -ఎస్ బాబా ఫక్రుద్దీన్



కడప, ఫిబ్రవరి 22 (తరణం ప్రతినిధి ) కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి- ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప పట్టణం చిన్న చౌక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ను విజిట్ చేసి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలు ఉంటున్న వసతి గదులను, వంటశాలను, టాయిలెట్స్ ను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్జి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు, పిల్లలు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించాలి అని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి అని అన్నారు. పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఏ మణికుమారి, వార్డెన్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.